

బ్యాంక్ ఆఫ్ బరోడా, లిమిటెడ్.

(స్థాపితము : 1908)

అనుమతిపొందిన మూలధనం	రు 2,40,00,000	వెచ్చించబడిన మూలధనం	రు 1,00,00,000
తాకట్టిన, తనఖాపెట్టిన మూలధనం	రు 2,00,00,000	విక్రయ నిధులు	రు 1,14,25,000

హెడ్ ఆఫీసు: బరోడా

మద్రాసు బ్రాంచి: 8, ఎల్లుబాలుచెట్టివీధి, జి టి ఫోన్ 2675.

కోయంబత్తూరు బ్రాంచి: 55, పెద్దబజారు వీధి, ఫోన్ : 260.

భారతదేశమున అన్ని కేంద్రములలో బ్రాంచీలు, ఏజన్సీలు ఉన్నవి.

అన్నిరకముల దేశీయ-విదేశీయ బ్యాంకింగువ్యాపారంచేయబడును అంగీకరించబడిన కాలపరిమితులకు వర్తింగ్, డాలర్ స్టెర్లింగ్ యేర్పాటుచేయబడును. విదేశ విఙ్ఞాన వ్యాపారము చేయబడును. ఇండోర్, మౌ ప్రదేశాలమీద డ్రాఫ్టులకు ఇతర వ్యాపారములకు పొదుపుఖాతాలు ఈ బ్యాంకువారు ఏర్పాటు చేసియున్నారు.

కల్లూరి గోపాలరావు, మద్రాసు బ్రాంచి మేనేజరు

డబ్ల్యు జి గ్రౌండ్ వాటర్, జనరల్ మేనేజరు.





వారఫలాలు

జనవరి 14 వ తేదీ మొదలు 20 వ తేదీ వరకు

శ్రీ రావినూతల ఆంజనేయులు

గ్రహస్థితి

రవి-శుక్రులు (మకరం) కుజ-గురు-రాహువులు (కుంభం). బుధుడు (ధనస్సు) శని (కన్య). చంద్రుడు (మీన-మేష-వృషభ-మిథునాలలో)

రాశ్యంతర గ్రహయోగములు

15 బుధ శని (శేంద్రం). బుధచంద్ర (కోణం). 17 కుజచంద్ర (శేంద్రం) 18 శని చంద్ర (కోణం) గురుచంద్ర (శేంద్రం). 19 శుక్రచంద్ర. 20 కుజచంద్ర (కోణం)

మార్కెట్టు మార్పులు

ఈవారంలోకూడా ముఖ్యమైన (వెండి-బంగారాలూ-వాటాలూ) మార్కెట్లు తేజీలోనే యుంటవి. తగ్గడం కొనడానికి అవకాశం మనాలా దినములు (ధనియాలు క్రయం) కొంచెం తగ్గుతవి

మీ రాశిఫలం

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం.)

దైవానుకూల్యం, మానవయత్నం రెండూ కలవకపోతే ఫలితం యుండదు. ప్రస్తుతం ముఖ్య గ్రహబలం మీకు బాగాయుంది. ప్రథమంలో ఎవరి సహాయాన్నిమిమ్మి ముందుకు వళ్ళదలచుకున్నారో వారివల్ల ఆశాభంగం కలుగవచ్చు అనుకొని సహాయం మరొకవైపు నుండి రాబడం జరుగుతుంది 15, 16, 17 ల్లో మీరు పట్టుదలపట్టి జరుపలేని దేమీయుండదు. ప్రయాణం, వ్యాపారం, స్వాస్థ్యలేమ, కుటుంబకార్య ప్రస్తావనలూ లాభించకలవు. 18, 19 విశ్రాంతి అవసరం. 20 పరిష్కారాలూ లాభకరం.

వృషభం (కృత్తిక 2, 3, 4 రోహిణి మృగశిర 1, 2 పాదాలు)

ఈవారంలో మీవృత్తి వుద్యోగాల్లో అభివృద్ధిసూచనలు గత వారంలోకన్న ఎక్కువగా యుంటవి. ఆరోగ్యం మేలుగా యుంటుంది. కొర్టు కచేరీ వ్యవహారాల్లో ప్రతికూలతతో అనుకూల రాశులు కలుగుతవి కుటుంబ పుణ్యకార్యాలు జరుపదలం కొనవలసి. 14. పరిష్కారాలూ, ప్రాతిలూ, సూతివసయత్నం, లాభకరం. 15, 16, 17 ల్లో ఆరోగ్యభంగం. అశాభంగం అనుపడుతుంది. 18, 19 ప్రయాణ పెట్టుబడులూ లాభించకలవు

మిథునం (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ వృత్తి వుద్యగ పరిస్థితులు గత వారంలోకన్నా మేలుగా యుంటవి ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది. కుటుంబ పరిస్థితులు శాంతిగా యుంటవి. ఉద్యోగ నౌకరీల్లో అనుకూల మార్పులు కలుగుతవి ప్రయాణం లాభకరం వస్తువాహనాలు కొనడానికి ఈ వారం బాగా యుంటుంది 14 ప్రయాణం 15, 16, 17 ల్లో పరిష్కారాలూ, ప్రాతిలూ, పెట్టుబడులూ లాభించ కలవు. వారాంతంలో కుటుంబంతోనే కార్యాలకు డొక్కుడు ఖర్చులు అవుతవి

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో ప్రప్రథమంలో డబ్బు చిక్కులు కొంచెం ఎక్కువగా యుంటవి 15, 16, 17 ల్లో ఆప్తులవల్ల మేలు కలుగుతుంది. విందు వినోదాలలో పాల్గొంటారు. వ్యాపార వృత్తులు లాభకరంగా యుంటవి. 18, 19 ల్లో ముఖ్య పరిష్కారాలు ముగించండి. కష్టంలోయుండే అప్పుడో కనికి సహాయం చేయకలుగుతారు 20 ఆరోగ్యభంగం, అశాభంగం. స్వాస్థ్యలేమకాకు దూరంగా యుండండి.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో 17 సాయంత్రంవరకూ వృత్తి వుద్యగాల్లో పంథు వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. ఇరుగుపొరుగుతో కలహానికి వైషమ్యానికి అవకాశాలు ఏర్పడకలవు. మీవల్ల సహాయంపొందిన వారివల్ల ఆటంకాలు కలుగుతుంది. కొర్టు కచేరీవ్యవహారాలు తిల్లక్రిందులయే సూచనలున్నవి 18, 19 ల్లో చిన్నప్రయాణం ఉత్సాహం కలిగించకలగు. మిత్రులనూ, బంధువులనూ కలుస్తారు. 20 శుభవార్త.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త చిత్త 1, 2 పాదాలు)

ఈ వారం ప్రథమంలో ప్రయాణం యొక్కటి చేయవలసియుంటుంది. 15, 16, 17 ల్లో పుణ్యపురుషదర్శనం. శేష పుణ్యక్షేత్రసందర్శనం కలిగేసూచనలున్నవి. 17, 18, 19 ల్లో ఆరోగ్యంతిన్నగా యుండదు. పరిపడని వ్యవహారాలకు దూరంగాయుండడం అవసరం వ్యాపార స్వాస్థ్యలేమల్లో నష్టసూచనలు ఎక్కువ. వారాంతంలో మిత్రులతో సంతోషంగా కాలంగడుస్తుంది రాజకీయవ్యవహారాల్లో ప్రతిపక్షంలవారు లాభకరమైనవార్త వింటారు

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో కూడా మీరు మీ ఆరోగ్యాన్ని జాగ్రత్తగాచూచుకోవడం తప్పదు. 14 చిక్కుల్లోయున్నడబ్బు చేతికివస్తుంది. ఆస్తి అభివృద్ధి ప్రయత్నాలు కొంతవరకు కొలకరకలదు. 15, 16, 17 ల్లో క్రమంతో కూడిన ప్రయాణం. భోజనశయనసౌఖ్యం లేకపోవడం, 18, 19 ల్లో కొంత అపవాదూకలిగే సూచన లున్నవి వారాంతంలో క్రమంతోకూడిన సంఘ వ్యవహారాలు సాధించదగలుగుతారు. వ్యాపార స్వాస్థ్యలేమను లాభకరం.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారం కుటుంబ ఆర్థిక పరిస్థితుల్లో మేలు అగపడుతుంది. 14 కార్యక్రమం అనుకున్నట్లు జరగదు. ప్రయాణానికి భంగం కలుగుతుంది 15, 16, 17 ల్లో ధైర్యమూ, దైవంమీద భక్తి విశ్వాసమూయుంచి వ్యవహరించండి వ్యాపారం లాభించకలదు అప్పులతో అభిప్రాయభేదాలు తొలగుతవి 17, 18 ల్లో శుభపుణ్యకార్యాలలో నిర్ణయం ఏర్పడుతుంది. జయప్రదమైన ప్రయాణం చేస్తారు. 19 శుభవార్త. 20 స్త్రీలతో తగాదా.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం.)

ఈ వారంలో 17 సాయంత్రం వరకూ వృత్తి వుద్యగాల్లో, పంథు వ్యవహారాలలో ఓర్పు చూపవలసిన పరిస్థితులు కలుగుతవి చేతిలోనిడబ్బు యొకరికి యివ్వడం మరొకరి వద్ద అప్పు తీసుకొనవలసి యుండడం జరుగుతుంది. కొర్టు కచేరీ వ్యవహారాలు ప్రథమంలో బహుమంగా అగపడినా వారాంతానికి లాభకరంగా మారుతుంది. 18, 19 ల్లో ఆప్తులను కలుస్తారు. గొప్పవారితో సంబంధించిన పనులు సాధించ కలుగుతారు. 20 శ్రమా, ద్రవ్యనష్టం.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారం మీ వృత్తి వుద్యగాలల్లో అనుకూలత అంతగా అగపడదు. కుటుంబంలో కూడా చిక్కులు ఎక్కువ ఆత్మీయులతో అభిప్రాయభేదాలు కలుగుతవి అభివృద్ధికోసం మీ ప్రయత్నాలు ఎంతో వినియోగించడం వల్ల చిక్కులు రాకుండా తొలగిపోతవి 14, 20 పరిష్కారాలు, ప్రాతిలూ మేలు. 15, 16 ల్లో ఆరోగ్యం తిగ్గుతుంది. 18, 19 ల్లో ఇరుగుపొరుగుతో కలహం.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1 2 3 పాదాలు)

ఇంకా యొకసూచనం అత్యంత జాగ్రత్తతో యుండవలసినకాలం: ద్వాదశ అష్టమ జన్మలలో శని-గురు కుజ-రవులు చేరడం ఆరోగ్యభంగం ఆశాభంగం మానసిక్షోభ ధనవ్యయాలను కలిగిస్తుంది అయినా బుధ శుక్రులు మిమ్మల్ని రక్షిస్తారు దైవధ్యానం, నియతి ఆచారం మేలుకలిగించకలవు విశేషంగా డబ్బురాగల అవకాశాలు కలిగి తొలగిపోతవి. పరిష్కారాలు పైవారందాకా ఆపండి.

మీనం (పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో మీరు డబ్బు విశేషంగా సంపాదించవలసినదే తలంపులకు అవకాశం యివ్వద్దు. విశేష శ్రమమీద మీ ప్రయత్నాలు కొద్దిగా సెర పడుతవి. కుటుంబంలో కర్చులు ఘర్షణలేక క్రమపడుతవి ఇతరుల మాటలనమ్మి వస్తువాహనాలు కొనే ప్రయత్నం చేయవద్దు విద్యార్థులకు విద్యాభంగం కలుగుతుంది చట్టాలూ పందాలూ, మొదలగు వాటివైపు పోవద్దు. 19 శుభవార్త.

'మంగళ' చిత్రములో టి. ఆర్. రామచంద్రన్, సూర్యప్రభ.

'మంగళ'

జెమినీవారి తెలుగుచిత్రం 'మంగళ' పత్రికా ప్రతినిధులకు శుక్రవారం సాయంకాలం జెమినీ స్టూడియో థియేటరులో చూపించిరి ఈచిత్రం కథ, లోగడ వీరే తీసిన తమిళ చిత్రం 'మంగమ్మ శపథం' కథే అయినప్పటికీ, 'మంగళ' లో హాయికాపాత్ర ధరించిన భానుమతి అసమాన నటనాచాతుర్యం యీ చిత్రానికి వన్నె తెచ్చినది ఈ చిత్రంలో భానుమతి నటనా కౌశల్యం మరింత వన్నె కెక్కినది హాయనిని పాత్ర ధరించిన పద్మజన్ తన పాత్రను చక్కగా అర్థం చేసుకొని నటించెను. కుంజాగా సూర్యప్రభ, సింగారంగా టి ఆర్ రామచంద్రన్ మంగళ తండ్రిగా దొరైస్వామి, మంత్రిగా శ్రీ వాత్సవ వంశీధ్వజ రావు తమ పాత్రలను సామర్థ్యంతో నిర్వహించిరి

ఈచిత్రానికి కాపీధర్మారావు గారు కూర్చిన పాటలు, మాటలు హృదయంగమంగా ఉన్నవి ఇంగ్లీషు సబ్టైటిల్సులో ఇవి ప్రేక్షకులను ఆనందపరచగలదు. చిత్రం లో కొంతమంది అరవనటకు లున్నప్పటికీ వారు తెలుగున, యాసగా కాకుండా స్వచ్ఛంగా మాట్లాడిరి. చిత్రంలో సంగీతము భావస్ఫురితంగా నున్నది. ముఖ్యంగా నే పథ్య సంగీతం ప్రశంసనీయముగా నున్నది ఈ చిత్రాన్ని చంగ్రు అనే కొత్త ఆయన డైరెక్టు చేసిరి. తమిళ చిత్రం 'మంగమ్మ శపథం' లో అక్కడక్కడ ఉన్న కొన్ని చిన్న లోపాలు యీచిత్రంలో లేకుండా దీనిని జెమినీవారు ఉత్తమ చిత్రంగా తీయాలని చేసిరి

నగరంలో సినిమాలు

ప్రభాత్	'మంగళ'	(తెలుగు)
బ్రాడ్వే	'అద్భుత దీపుడు'	,,
మహారాణి	'శ్రీ లక్ష్మమ్మ కథ'	,,
ఆలోక్	'పర్ గష్టా'	(హిందీ)
మాగర్	'రాజ్ రాణి'	,,
గెయిటీ, పారెట్టు	'దిల్ రుబా'	,,
స్టార్	'ఘర్ కీఇజ్జత్'	,,
పబ్లిసిటీ	'ఫిఫ్ మహాల్'	,,
పన్	'చంద్రలేఖ'	,,
శ్రీ కృష్ణా	'లాజవాబ్'	,,
పరస్వనీ, కాసినో	'గ్రామ పడుంపాడు'	(తమిళం)
చిత్ర, పయాని	'పిటుక్కారి'	,,

ఆంధ్రా, దత్తమండలములకు: రాధాకృష్ణ ఫిలిమ్సు, రాజమండ్రి.

ఇతర యేరియాలకు: శ్రీ వరుణ ఫిలిమ్సు, మద్రాసు 17.

గల్పిక

భోగిపళ్లు

శ్రీ జి. అచ్యుతరామయ్య

1

"ఏమండీ! ఇవ్వాళ ఏం చేస్తారు?"

"..... ....."

"ఏమండీ! మిమ్మల్నే!!"

"ఆ!—నన్నా?—ఎందుకు?"—

"ఇవ్వాళ ఏం చేద్దామను కుంటున్నారూ అని?"

"ఏమిటి చెయ్యాలంటావ్?"

"అదేమిటండీ పండగ సంగతి మరచిపోయారా యేమిటి?"

"మరిచిపోడా పనుకుంటే మాత్రం మరచిపోనిస్తావుటగానీ"—

"పోనీలేండి—అంతకాదెందుకు?"

"అసలు సంగతేవిటో చెప్పరాదూ? "

"చెప్పేదేవిటండీ—పిల్లడి భోగిపళ్ల మాట"

"దచ్చిందిరా గొర్రె!—ఇంకా పళ్ళమీద నుంచి లేవనన్నా లేదు అప్పుడే మొదలా!"

"ఆహాఁ!— మరచిపోయారేమోనని"

"అవునుగానీ, నీకు తెలియందేముంది చెప్పు—తెలుసుకున్నా, ఇప్పుడు డబ్బు ఎక్కడనుంచి వస్తుందనుకున్నావూ—నా మాట విని తీసుకొన్నావని"

"పోనీలేండి-ఒక్కసారి ఒక్క మొగవిడ్డుంటే-వాడి పెళ్ళిన యిన్ని భోగిపళ్లు పోసుకు నే ప్రాప్తమూ లేదు. పలుగురిలోనూ ఎంత చిన్నతనంగా వుంటుంది?"

"భోగిపళ్లు పొయ్యకపోతే చిన్నతనమేమిటే పిచ్చిదానా"

"చిన్నతనమూ మరీనా .. పలుగురిలో తలెత్తుకు తిరగటం చెప్పుకోకపోతే ఎలా?"

"ఎలా తలెత్తుకు తిరుగుదాం అను—భోగిపళ్ళకు పొయ్యంత్రంజాకా పైసు ఖర్చుగా ప్రయత్నించుతను"

2

"ఏమండీ!—ప్రొద్దున ఆరుగంటలకు వెళ్లి యిప్పుడాకావటం—ఇల్లూ వాకిలీ యేవి అక్కర్లేదాయేవిటి?"

"కొంచెం కాంతించు!—ఇవిగో భోగిపళ్లు తెచ్చాను."

—మరి డబ్బులు పట్టుకెళ్లకపోతే—ఎలా తెచ్చావు"—

"తెచ్చానా ఎలాగో"

"చెప్పవేమిటూ?"

"భోగిపళ్ళు పొయ్యకపోతే నీ పరువుకాస్తా ఎక్కడ ఎగిరిపోతుందో అని, నేనే అలా ఊరిబయటి తోటల్లోకి వెళ్లి రేగిచెట్లమీదికి యెగిరి యిన్ని పళ్లు కొసుకొచ్చాను."

"మంచి పాసుండి—మీరు రేగిచెట్లెక్కడమూ! పడ్డారుగాదు, ఇంకా బయం"

"చెట్లెక్కకేక పోవాలికి నేనేం కుంపలూ ణ్ణనుకున్నావా!— పాలంకా పాకి నే నే తెలుసా?"

"పాకి చెప్పండి మీకేమ్నల్లో—అవునుగాని పొన్నానికి రెండి"

3

"ఇదన్నీ యేవిటండీ నే పోటిచెయ్యంటే మీరోటి తెచ్చారూ?"

"నువ్వు చెయ్యన్న దేవిటి నేను తెచ్చిందేవిటి?"

"పాయిపాలివ్వటానికి కనకలు తెయ్యంటే ఈ అరిటిపళ్లేవిటండీ"

"ఇప్పుడు పైమెంతెందంటావ్"

"రెండుగంటలైంది"—

"మరి ఇప్పుడు కనకలు దొరకవూ పోస్తే బాగుంటాయా-అయినా పండగపూటా కిరాణా కొట్టుంటాయా చెప్పు?"

"అందుకేగదండీ నేను నిన్నట్నుంచీ మొత్తుకుంటున్నదీ"—

"మరి నా సంగతీ!— డబ్బుదూరుకోవాలా?"

"అన్నిటికీ అలాగేఅంటారు— ఇప్పుడెక్కడనుంచి వచ్చిందాడబ్బూ?"

"అన్నిటికీ పెరుమాళ్ళే ఉన్నాడన్నాడ పరమభక్తుడు. —"

"అయ్యో నా బోయ్! చెమ్కాగాజులు కొనుక్కుందామని ఎన్నాళ్ళనుంచో కానీ కానీ ఆయాపాయి డబ్బులూ పోగు చేసుకున్నాను- గవుడిపెట్టె దాచేశారా యేవిటి?"

"ఏవిం చేస్తే యేవిటి?- పగవు పాకి పోకుండా పట్టుకున్నాకా లేదా?"